17

# నీతిమంతులుగా తీర్చబడే రెండు నియమములు

## (4:4-8)

Abilene Christian Collegeలో రోమా పత్రిక క్లాసు అధ్యాయం 4కు చేరుకున్నప్పుడు, ఉపాధ్యాయుడైన J. D. Thomas చాక్‌బోర్డు మీద వ్రాయడం ఆరంభించి, "ఈ అధ్యాయంలో పౌలు నీతిమంతులుగా తీర్చబడే రెండు విధానాలలో గల భేదాన్ని చూపుతున్నాడు" అని అన్నాడు.[1] అతడు వ్రాయడం ముగించగా, ఆయన ప్రయాస యిలా కన్పిస్తుంది:

| చట్టము/క్రియా నియమం | కృప/విశ్వాస నియమం |
| --- | --- |
| అతిశయించుట | అణకువ |
| సంపాదించుట | క్రియలవలననైనది కాదు |
| మానవ యోగ్యత | తనవలననైనది కాదు |
| సాధన | దేవుని కృపయందు నమ్మికయుంచుట |
| ఋణం | బహుమానం |

రెండవ వరుసను అతడు తట్టి, "దీన్ని ఎఫెసీయులకు 2:8, 9తో పోల్చి చూడు" అని చెప్పాడు.

ఈ పాఠంలో రోమా 4 పఠనను మనం కొనసాగించబోతున్నాం. ఈ అధ్యాయంపై మన చర్చను ముగించేసరికి, సహోదరులు Thomas గారు చూపిన భేదాన్ని తేటగా నీవు గ్రహించుతావని నిరీక్షిస్తున్నాను.

### భావన విభజింపబడింది (4:4-8)

**రెండు విధానాలు (4, 5 వచనాలు)**

వచనం 4లో పౌలు క్రియా చట్టాన్ని సంక్షిప్తం చేశాడు: "పనిచేయువానికి జీతము [*logizomai*[2]] ఋణమేగాని దానమని యెంచబడదు." ఈ సూత్రం వివరణ అవసరం లేనంత తేటగా ఉంది. నీవు ఏవరికోసమైనా పని చేసినట్టయితే, నీ జీతము దానమని

లేక బహుమానమని నీవు ఎంచవు. నిన్ను పనికిపెట్టుకున్నవాడు నీకు అనుగ్రహం చూపుతున్నాడని నీవు భావించవు. మర్యాదకొరకు "వందనాలు" చెప్పవచ్చు, కాని నిజంగా ఆ జీతాన్ని అతడు నీకు ఋణపడియున్నాడనే నీవు తలంచుతావు.

"దానమని" వచనం 4లో తర్జుమా చేసిన పదం *charis,* ఇది "కృప" అనే పదం (KJV చూడు). "ఋణము" అని తర్జుమా చేయబడిన పదం *opheilema* అంటే "చట్టబద్ధంగా యివ్వవలసినది,"[3] "ఋణము" (KJV చూడు). చట్టము/క్రియా నియమం – మనం కృపవలన రక్షింపబడలేదని, మన సత్‌క్రియలు దేవుణ్ణి ఋణస్థునిగా చేస్తాయని ప్రకటిస్తుంది.

వచనం 5లో ఆ నియమాన్ని పౌలు విశ్వాస/కృపా నియమంతో గల తారతమ్యాన్ని చూపాడు: "పనిచేయక, భక్తిహీనుని నీతిమంతునిగా తీర్చువానియందు విశ్వాసముంచు వానికి వాని విశ్వాసము నీతిగా ఎంచబడుచున్నది." "పని చేయక" ఉండేవాడికి ఏదో యొక యోగ్యత అవసరం. దాన్ని సందర్భంలోనుండి తీసివేస్తే, ప్రభువుకొరకు పని చేయడం అనవసరం అని గుప్తమైయున్నట్టు కన్పిస్తుంది. ఆ ఉద్దేశం అనేకమంది రచయితలను భయాక్రాంతులను చేస్తుంది, అది తప్పక పౌలుకు దిగ్భ్రమ కలిగిస్తుంది. ప్రభువు కొరకు పని చేయడం ప్రాముఖ్యమైయున్నట్టు పౌలు నమ్మాడా? తప్పకుండ. రోమా 16:12లో "ప్రభువునందు బహుగా ప్రయాసపడిన" పెర్సిసును పౌలు మెచ్చుకున్నాడు. "ప్రభువు కార్యాభివృద్ధిలో" తమ సమస్తాన్ని పెట్టుదని అతడు తన పాఠకులను ప్రోత్సహించాడు (1 కొరింథీయులకు 15:58; గలతీయులకు 5:6; ఎఫెసీయులకు 2:10; కొలొస్సయులకు 1:10; 1 తిమోతి 5:17; 6:18 చూడు). తన యజమానికొరకు పౌలుకంటె అధికంగా యింకా ఎవరైనా ఎక్కువగా ప్రయాసపడి ఉంటారా అనేది సందేహం (1 కొరింథీయులకు 15:10; 2 కొరింథీయులకు 11:23, 27లను చూడు).

అందువలన, "పని చేయక" అనే ప్రయోగానికి కొంత వివరణ అవసరమన్నట్టు తేలుతుంది. దాన్ని వివరించడానికి సూక్ష్మమైన మార్గం 4, 5 వచనాలలోని ప్రయోగాలను పోల్చి చూడడం: "పని చేయువాడు," "పని చేయనివాడు." "పని చేసేవాడు" (4 వచనం) ఉద్యోగి – తన జీతం పుచ్చుకొనడానికి "పని చేస్తాడు." "పని చేయనివాడు" (5 వచనం) విశ్వాసి. దేవుని ఋణస్థునిగా చేయడానికి గాను "పని చేయడు" గాని ప్రేమ అభినందనను వ్యక్తపరచడానికి పని చేసేవాడు. Leon Morris యిలా వ్రాశాడు, "పని చేయువానికిని, పని చేయనివానికిని మధ్యగల తారతమ్యం (పౌలు సోమరితనాన్ని ప్రోత్సహించడం), కాని ఒకడు తన సొంత పనులయందు నమ్మికయుంచేవాడు, మరొకడు దేవునియందు నమ్మికయుంచినవాడు."[4]

| చట్టం/క్రియా నియమం | కృప/విశ్వాస నియమం |
|---|---|
| ↑ | ↑ |
| అహమునందు నమ్మిక | దేవునియందు/క్రీస్తునందు నమ్మిక |

ఈ యోగ్యతను మనస్సులో ఉంచుకో, మనం తిరిగి 5వ వచనానికి వస్తాం. అది యిలా ఆరంభమౌతుంది, "[దేవుణ్ణి తన ఋణమునందు ఉంచుటకు] పనిచేయక, భక్తిహీనుని నీతిమంతునిగా తీర్చువానియందు విశ్వాసముంచువానికి" (5ఎ వచనం). "భక్తిహీనుని" అని తర్జుమా చేయబడిన పదం (*asebes*) "బలీయమైన మాటయైయుంది," "దేవుని యెడల భక్తిపూర్వకమైన భయము ఒక్కింతైనను లేనివానిని" అది వర్ణిస్తుంది. ఆలాటివారిని దేవుడు "యోగ్యత లేకుండ నీతిమంతులుగా తీర్చుతాడు."[5] ఆయన తన కుమారుని పాపపరిహారము నిమిత్తము అనుగ్రహించినందున ఆయన ఈ కార్యం చేయగలుగుతున్నాడు (3:25); "క్రీస్తు భక్తిహీనుల కొరకు చనిపోయెను" (5:6బి).

దేవునియందును (ఆయన కుమారునియందును) ఒకడు నమ్మికయుంచినప్పుడు, "అతని విశ్వాసము నీతిగా ఎంచబడుతుంది (*logizomai*)." గత పాఠంలో, "దేవుని విస్మయమైన 'లెక్కించు ఏర్పాటును' " గూర్చి మాట్లాడుకున్నాం. ఈ "లెక్కించు ఏర్పాటును" మనతో దేవుడు ఉపయోగించుకుంటాడని 4:5లో అభయమియ్యబడింది! "అతని విశ్వాసాన్ని దేవుడు లెక్కలోనికి తీసికొంటాడు" అని TEV అంది (నొక్కి చెప్పింది నాది).

**రెండవ ఉదాహరణ (6-8 వచనాలు)**

రోమా 4లో క్రియలవలన గాక విశ్వాసంవలన నీతిమంతునిగా తీర్చబడడానికి అబ్రాహామును తన ప్రధాన ఉదాహరణగా ఎత్తి చూపాడు. ఏదియెలాగున్నా, 6నుండి 8 వచనాలవరకు, యూదులచే బహుగా గౌరవించబడే మరొక ఉదాహరణను పౌలు చొప్పించాడు: అతడు రాజైన దావీదు. దేవుడు "భక్తిహీనులను నీతిమంతులుగా తీర్చుతాడని" పౌలు యిప్పుడే చెప్పాడు. అబ్రాహాము "భక్తిహీనుడా" అనేది యూదుల మనస్సుల్లో ప్రశ్నగా ఉండవచ్చును గాని, దావీదును గూర్చి మాత్రం వారికి సందేహమే లేదు. వారాల గడువుతో పది ఆజ్ఞలలో దావీదు నాలుగు ఆజ్ఞలను అతిక్రమించాడు (2 సమూయేలు 11; 12; నిర్గమకాండము 20:13, 14, 16, 17). విశ్వాసంవలన నీతిమంతులుగా తీర్చబడే సూత్రం పాత నిబంధనలో బోధించబడిందనే వాస్తవం దావీదు ఉదాహరణవలన తిరిగి ప్రవేశపెట్టబడడం మాత్రమే గాక, ఆ సూత్రం యొక్క విస్తార ప్రభావాన్ని కూడ అది ఉదహరిస్తుంది.

పౌలు యిలా అన్నాడు,

> ఆ ప్రకారమే క్రియలు లేకుండ దేవుడెవనిని నీతిమంతుడుగా ఎంచునో ఆ మనుష్యుడు ధన్యుడని దావీదు కూడ చెప్పుచున్నాడు: "ఏలాగనగా, తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు.[6] **ప్రభువు** చేత నిర్దోషియని ఎంచబడినవాడు ధన్యుడు" (6-8 వచనాలు).[7]

కోట్ చేయబడిన లేఖన భాగము కీర్తన 32:1, 2. బత్షెబతో[8] దావీదు పాపం చేసిన దానికి కీర్తనలు 51, 32 సంబంధం కలిగియున్నట్టు అనేకమంది రచయితలు నమ్ముతారు - కీర్తన 51 క్షమాపణకై దావీదు విలాపము,[9] దేవుడు అతని క్షమించిన తరువాత, కీర్తన 32 కృతజ్ఞతాస్తుతులు చెల్లించడంగా[10] భావించబడుతున్నాయి.

"క్రియలు లేకుండ దేవుడెవనిని నీతిమంతునిగా ఎంచునో *logizomai* ఆ మనుష్యుడు ధన్యుడని" దావీదు కీర్తన 32:1, 2లో పలికినట్టు పౌలు చెప్పాడు (రోమా 4:6). ఈ సెట్టింగులో, గొప్ప దుర్నీతి విషయంలో దోషియైన ఒకనికి (దావీదుకు) "నీతిని జమచేసి" దేవుడు అతనిని "నీతిమంతునిగా ఎంచాడు." అంటే, రోమా 4:6లో దేవుని "నీతిని జమచేయడం" దోషులైన తన పిల్లలలో ఒకని ఆయన క్షమించుటతో కూడినదై ఉంటుంది.

దేవుని కనికరమునకు దావీదు కీర్తన 32:1, 2లో కృతజ్ఞత తెలుపుకొంటున్నాడు. అతడు ఎంత కృతజ్ఞతగలవాడైయున్నాడో అతడు విస్తరింపజేసిన మాటలవలన కనుపరచుతున్నాడు. అతని పాపం ఎంత దుర్మార్గమయ్యిందో గ్రీకులో రెండు పదాలు వర్ణిస్తాయి: *anomia* అనే బహువచన రూపం (అక్రమ కార్యాలు అని తర్జుమా చేయబడింది) మరియు *hamartia* ("పాపము").[11]

దేవుని కనికరం యొక్క గొప్పతనాన్ని మూడు పదాలు కనుపరుస్తాయి. మొదటిది, దావీదు యొక్క అక్రమ కార్యాలు "క్షమించబడ్డాయి" (*aphienai* యొక్క రూపం). "ఎత్తివేసి తొలిగించడంగా"[12] కీర్తన 32:1లోని "క్షమాపణ" అనే పదాన్ని Franz Delitzsch నిర్వచించాడు.

రెండవది, దావీదు పాపాలు "కప్పబడ్డాయి." "కప్పబడ్డాయని" తర్జుమా చేయబడిన పదం (*epikalupto*) అంటే, "పై మూతవేయబడింది" అని అర్థం (*epi* ["పైన"] + *kalupto* ["మూత"]). "దృష్టినుండి తొలిగించబడుట" అని NLT అంది; "మూతవేసి సంపూర్ణంగా పాతిపెట్టబడినట్టు" AB అంది. "కప్పబడ్డాయి" అనే పదాన్ని, అది ఎన్నడూ జరుగలేదన్నట్టు "పరిశుద్ధుడగువానికి, దేవునికి కనబడకుండునట్టు కప్పుట" అని Delitzsch నిర్వచించాడు.[13]

పౌలు వాదంలోని అతి ప్రాముఖ్యమైన సంగతి మూడవ పదంలో ఉంది. "లెక్కలోనికి తీసికొనుటగా" తర్జుమా చేయబడింది. "ఎవని పాపమును యెహోవా లెక్కలోనికి తీసికొనడో" అని కీర్తన రోమా పత్రికలో కోట్ చేయబడింది. "లెక్కలోనికి తీసికొనుట" అనేది *logizomai*నుండి తర్జుమా చేయబడింది, మిగిలిన అధ్యాయంలో ఈ పదం "జమ" లేక "జమ చేయుటగా" తర్జుమా చేయబడింది. "దేవుని విస్మయమైన 'లెక్కించు ఏర్పాటును' " మరో కోణంలోనుండి పౌలు చూపుతున్నాడు. దేవుని "జమ, ఖర్చుల పుస్తకాన్ని" అనుకూలమైన మార్గంలో అతడు 3, 5 వచనాల్లో చెప్పాడు: భక్తిహీనులకు దేవుడు నీతిని "లెడ్జర్‌లోని" "జమవైపు" వ్రాశాడు. 8వ వచనంలో దైవికమైన "లెడ్జరు" వ్యతిరేక విధానంలో చూస్తున్నాడు: భక్తిహీనులకు దేవుడు దుర్నీతిని "లెడ్జరులోని" "ఖర్చువైపు" లెక్కించ లేదు. "తన అకౌంటుకు వ్యతిరేకంగా ఎవని పాపమును [దేవుడు] జమ చేయలేదో ఆ మనుష్యుడు ధన్యుడు" అని రోమా 4:8లో CJB కలిగియుంది.

ఇది ఎంత విశేషమయ్యిందో అభినందించడానికి, తాను జరిగించినదానికి దావీదు దేనికి పాత్రుడో ఆలోచించు. మోషే ధర్మశాస్త్రం ప్రకారం, కనీసం రెండు విషయాలలో అతడు రాళ్లతో కొట్టి చంపబడవలసియుంది: వ్యభిచారము (ద్వితీయోపదేశకాండము 22:22, 24; యోహాను 8:5 చూడు) మరియు హత్య (లేవీయకాండము 24:17). ఏదియెలాగున్నా, అతని పాపము బయటపెట్టబడినప్పుడు, పట్టణపు వెలుపలికి

లాగుకొనిపోయి అతని దేహము చితికిపోయేవరకు రాళ్లతో కొట్టబడలేదు. దానికి బదులు, అతని పాపములు క్షమింపబడ్డాయి ... కప్పబడ్డాయి ... అతనికి వ్యతిరేకంగా లెక్కింపబడలేదు! "ధన్యుడు" అని అతడు తన్నుతాను పిలుచుకున్నందుకు ఆశ్చర్యపడ నవసరం లేదు!

"క్రియలు లేకుండ" దేవుని నీతి జమచేయబడడానికి కీర్తన 32:1, 2 ఉదాహరణ అని పౌలు చెప్పాడు (రోమా 4:6). క్షమించబడడానికి దావీదు చేయవలసింది ఏమీ లేదని పౌలు అనలేదు. పశ్చాత్తాపంతో దావీదు హృదయం పగిలిపోవలసియుంది (కీర్తన 51:17 చూడు). అతడు తన పాపాన్ని గుర్తించాలి, దేవుని యెదుట దాన్ని ఒప్పుకోవాలి (కీర్తన 32:5; 51:3, 4 చూడు). అతడు ప్రార్థించాలి, క్షమాపణ కొరకు దేవుని వేడుకోవాలి (కీర్తన 51:1, 2, 9; 32:6 చూడు). పౌలు చెప్పేదేమంటే, దేవుని క్షమాపణకు యోగ్యతను సంపాదించుకొనడానికి దావీదు చేయగల "పనులేవీ" లేవు. దేవుడు అతని క్షమించినప్పుడు, అది క్రియలవలన గాక కృపవలననే.

దావీదు ఉదాహరణలో (రోమా 4:6–8), పౌలు విశ్వాసాన్ని ప్రస్తావించలేదు; కాని తన యూదా పాఠకులలో అనేకులకు కీర్తన 32 కంఠత వచ్చు. మొదటి రెండు వచనాలు కోట్ చేయడంతో ఆ కీర్తన అంతా మనస్సులోనికి వచ్చియుండవచ్చు – అందులో, "యెహోవాయందు నమ్మికయుంచువానిని కృప ఆవరించుచున్నది" అని కూడా ఉంది (10బి వచనం; నొక్కి చెప్పింది నాది).

## అక్కర సంబోధించబడింది

మన మూల వాక్యంలో పౌలు యొక్క ప్రాథమిక సందేశం తేటగా ఉంది: క్రైస్తవ్యం చట్టము/క్రియల నియమం కాదు; అది కృప/విశ్వాస నియమమైయుంది. ప్రభువు మనవైపు చూచినప్పుడు, లోపంలేని మన విధేయతవైపు ఆయన చూడరు, కాని మన విశ్వాసంవైపు చూస్తారు. (దేవునికి స్తోత్రం!)

ఇక్కడ ఉపదేశం తేటగా ఉన్నప్పటికిని, ఈ ఉపదేశం యొక్క ప్రశాఖనం చెప్పుకోదగినంత వివాదముతో కూడింది. "వాస్తవంగా, పౌలు ఉపదేశము ఏ రకమైన క్రియలనైనా తొలిగిస్తాయని ఒక పక్షపు విపరీతవాదులు అంటారు. ప్రత్యేకించి, రక్షణ యొక్క షరత్తుగా అది బాప్తిస్మాన్ని తొలిగిస్తుంది. రక్షింపబడడానికి మనం ఏమి చేయవలసి వచ్చినా, దానికి మన రక్షణను మనం సంపాదించుకొంటున్నామని అర్థం." మరో అంతపు విపరీత వాదం యొక్క ప్రత్యుత్తరం యిలా యిస్తుంది, "క్రియలవలన నీతిమంతులముగా తీర్చబడమని మనం ఉపదేశించినట్టయితే, ప్రభువు కొరకు జనులు పని చేయకుండ వారిని నిరాశపరచినవారమై ఉంటాం." ఈలాటి ప్రతి చర్యలు సహజమైనందున, వాటిని చర్చించడానికి మనం సమయం తీసికోవలసియుంటుంది.

### క్రియలు vs. విధేయత

ఏదో ఒక కారణం కొరకు, రోమా 4 యొక్క ప్రాథమిక వర్తింపు దేవుని బిడ్డ అవ్వడంతో కొందరు రచయితలు సంబంధం పెట్టారు. పౌలు ఉదాహరణలు అంతకు

ముందే దేవుని పిల్లలైనవారికి[14] (అబ్రాహాము, దావీదు) వర్తింపజేయబడ్డాయనేది వాస్తవమైనప్పటికిని, వారు యిలా వర్తింపజేయ చూస్తారు. చిట్టచివరికి, ఈ రచయితలలో అనేక మంది వాంఛ మానవ రక్షణకొరకైన దేవుని సంకల్పంలోని భాగంగా బాప్తిస్మాన్ని తొలగించుటయే.

"అసంబద్ధాలుగా" కన్పించేవాటి మీద మనలో కొందరు కనుపరచేలాటి అక్కర దైవ ప్రేరేపితులైన రచయితలు చూపలేదని ముందుగానే ప్రస్తావించాను. రోమా 4లో క్రియలవలన మనము నీతిమంతులముగా తీర్చబడలేదని పౌలు గట్టిగా ఉపదేశించాడు. అదే సమయంలో, మనం రోమా 10కి చేరుకున్నప్పుడు, నోటితో ఒప్పుకొనడం (చేసేది) రక్షణయందు ప్రతిఫలమిస్తుందని పౌలు చెప్పడానికి వెనుకాడలేదు (10 వచనం). రోమా 6లో, హృదయపూర్వకంగా లోబడడాన్ని గూర్చి (చేసేది) అతడు మాట్లాడాడు (17 వచనం) అందులో బాప్తిస్మమందు పాతిపెట్టబడుటయు చేర్చబడింది (3–6 వచనాలు). నీటి సమాధి అనంతరం, యిక నేమాత్రమును పాపమునకు బానిసలమైయుండక (4, 17, 18 వచనాలు; 7:6 చూడు), "నూతన జీవము పొంది" నడుచుకొనుటకు అతడు లేపబడ్డాడు. ఏదియేలాగున్నా, రక్షణలోని ఈ రెండు విషయాలను పౌలు సమన్వయం చేయడానికి ఏ ప్రయత్నం చేయలేదు. మనం క్రియలవలన (రక్షింపబడలేదు) నీతిమంతులముగా తీర్చబడలేదు. మనం దేవునికి లోబడవలయునన్నది కూడ సత్యమే – అందులో మన విశ్వాసం ఒప్పుకొనడం, బాప్తిస్మం పొందడం అనేవి చేర్చబడ్డాయి – రక్షింపబడడానికి (నీతిమంతులముగా తీర్చబడడానికి). ఈ రెండు సత్యాలను తెలిపి వాటిని పౌలు అక్కడ విడిచిపెట్ట సంతృప్తిచెందాడు.

### "సంపాదించుకొను" vs. "వర్తింపజేసికొను"

ఏదికాకపోయినా, మనం క్రియలవలన రక్షింపబడలేదనే అపొస్తలుని సందేశంతో రక్షింపబడడానికి కొన్ని సంగతులు చేయవలెననే బైబిలు ఉపదేశాన్ని సమన్వయం చేయడానికి నీవు నేను తరచుగా తంటాలుపడతాం. నాకు సహాయం చేసిన వివరణను నేను విన్నాను; అది నీకు సహాయపడవచ్చు. మన రక్షణను మనం *సంపాదించుకోలేము*, కాని మనం దాన్ని *వర్తింపజేసికోవాలి.*

దేనినైనా సంపాదించుకొనడానికిని, తానుపయోగించుకొనడానికిని మధ్యగల వ్యత్యాసమేమి? ఒక ఉదాహరణ సహాయపడవచ్చు.[15] ఒక వ్యక్తి తలుపు తట్టి తనకు ఆకలి అవుతున్నట్టు చెప్పాడు. నాకు కట్టెలు పగులగొట్టే పని ఉంది, నీవు ఆ కట్టెలు కొట్టినట్టయితే, నేను నీకు భోజనం పెట్టతానని యింటి యజమానుడన్నాడు. ఆ మనుష్యుడు తన భోజనాన్ని *సంపాదించుకొన్నాడు.* మరొకడు యింకొక తలుపు తట్టి, నాకు ఆకలిగా ఉందని చెప్పాడు. ఈ యింటి యజమానుడు యిలా అన్నాడు, "నీవు సరియైన సమయానికి వచ్చావు. నేను తినగల దానికంటె ఎక్కువ భోజనాన్ని సిద్ధం చేశాను. లోనికి వచ్చి నాతో కూడ భోజనం చేయి" అని అడిగాడు. ఆ మనిషి యింటిలోనికి నడిచి, టేబుల్‌నొద్ద కూర్చుండి, ఏర్పాటు చేసిన భోజనాన్ని ఎంజాయ్ చేయవచ్చు. ఈ మనిషి తన భోజనాన్ని సంపాదించుకోలేదు. కానప్పటికిని, దాన్ని తాను ఉపయోగించు

కొనవలసియుంది. అతడు ఆ యింట ప్రవేశింపకుండ, భోజనపు బల్లవద్ద కూర్చోకుండ, తన నోట అన్నం పెట్టుకోకుండా ఉంటే ఏమౌతుంది? అనుగ్రహింపబడే ఆహారంనుండి తాను పోషణ పొందదు.

దేవుని రక్షణ అనే వరాన్ని మనం *సంపాదించుకోలేం*, కాని దాన్ని మనం *ఉపయోగించుకోవాలి.* ప్రశ్న ఏమంటే, దాన్ని మనం ఎలా చేస్తాం? దేవుని వరాల్లో కొన్నింటిని మనం ఎలా ఉపయోగపరచుకోవాలో తేటతెల్లంగానే ఉంది. ఆహారమను దేవుని వరమును మనం తినడంవలన ఉపయోగపరచుకుంటాం. గాలియను దేవుని వరమును మనం పీల్చుకొనడంవలన ఉపయోగించుకుంటాం. రక్షణ అను దేవుని వరమును ఎలా ఉపయోగపరచుకుంటామో అంత తేటగా లేదు. వాస్తవానికి, దాన్ని ఎలా ఉపయోగపరచుకోవాలో చెప్పగల ఒకే ఒకడు – దేవుడు మాత్రమే – ఆయన దానిని తన వాక్యంలో తెలిపాడు. *విశ్వాసంవలన* రక్షణను ఎలా ఉపయోగించుకొనగలమో దేవుని వాక్యం తెలుపుతుంది. ఈ విశ్వాసము *విధేయతయందు* వ్యక్తపరచుకొనవలసి ఉంటుంది.

## ఏర్పుకొనుటలేదు vs. వ్యక్తిగతమైన కోరిక

నేను తిరిగి ఆక్షేపణను ఎదురు చూస్తున్నా: "మనం ఏదైనా చేయవలసి వస్తే, అది పనియే (క్రియయే). మనం క్రియలవలన రక్షింపబడలేదని పౌలు అన్నాడు." రోమా పత్రిక మీద అనేక వ్యాఖ్యానాలను వెంటాడిన అనంతరం, "పని," "పనులు" ("క్రియ," "క్రియలు") అనే పదాలపట్ల అనేకమంది రచయితల స్వభావానికి సంబంధించి రెండు విషయాలు నేను ఒప్పింపబడ్డాను.

మొదటిది, "పని" ("క్రియ") అనే పదం కొందరిని ధైర్యహీనంగా చేస్తుంది. రక్షింపబడడానికి మనిషి ఏమైనా చేయాలి అని గుప్తం చేయడానికి వ్యాఖ్యానకర్తలు ఎంతగా భయపడతారంటే "విశ్వాసమనేది క్రియ కాదని" వక్కాణిస్తారు. విశ్వాసము "యోగ్యతా కార్యము" కాదనేది నిజం. అయితే అది "క్రియ," అంటే అది ఒకడు చేసే కార్యము అనే భావంతో క్రియయైయుంది. "ప్రార్థన, మారుమనస్సు, ధర్మం చేయడం, ఆలాటి రకంలో ఏదైనా ఎలా క్రియయై ఉంటుందో విశ్వాసాన్ని క్రియగా భావించడం అంతే ఔతుంది" అని Charles Hodge రాశాడు.[16] విశ్వాసంతో గల సంబంధంలో "పని" క్రియ అనే పదాన్ని ఉపయోగించడంలో యేసువారికి ఏ సమస్యా లేదు. "ఆయన పంపిన వానియందు మీరు విశ్వాసముంచుటయే దేవుని క్రియ" (యోహాను 6:29). "మీరు చేయవలెనని దేవుడు కోరుకున్న పని యిది: ఆయన పంపినవానియందు విశ్వాసముంచుడి" అని NCV ఈ లేఖన భాగాన్ని తర్జుమా చేస్తుంది.

"విశ్వాసము క్రియ కాదని" వక్కాణించేవారు, విశ్వాసాన్ని ఈ పోలికతో వర్ణిస్తారు: "విశ్వాసమనునది దేవునికి ఖాళీ చేతిని చాపేది." ఈ పోలికతో నాకు తగవు లేదు, కాని "చెయ్యి చాపడం" కూడా పనియని వారు గ్రహించరా? "చెయ్యి చాపడంలో" హెచ్చుగా చేసేది ఏమీ లేకపోయినా, అది ఏదో *ఒకటి* చేసేదైయుంటుంది గదా?

దాన్ని ఒక విధంగా చూస్తే, విశ్వాసమనేది బాప్తిస్మంకంటెను ఎక్కువ "పనియైయుంది": విశ్వాసమనేది నీవు చేసే ఒక కార్యమైయుంది, విశ్వాసమంటే నీవు చేసేది, బాప్తిస్మమంటే

నీకు చేయబడేది. నమ్మడంలో పాపి చురుకుగా ఉంటాడు; అతడు బాప్తిస్మం పొందడంలో ఊరికే ఉంటాడు. David Lipscomb దీనిపై యిలా కామెంట్ చేశాడు:

> బాప్తిస్మము కొన్నిసార్లు బాప్తిస్మం పొందే వ్యక్తి యొక్క పనియని పిలువబడుతుంది ...; కాని ... విశ్వాసానికిగాని, మారుమనస్సుకుగాని ఉండే పనుల (క్రియల) లక్షణాలకంటె బహు తక్కువైనవి బాప్తిస్మానికి ఉంటాయి. ఇచ్చేవాని చేతులకు బాప్తిస్మం పొందే వ్యక్తి తన్నుతాను యిచ్చుకుంటాడు, క్రీస్తులోనికి లేపబడునట్టు తనలోనుండి వెలుపలికి సమాధి చేయబడతాడు [రోమా 6:3-6 చూడు]. ... ఒక మనిషి చనిపోయినప్పుడు అతని దేహాన్ని అతని స్నేహితులు తీసికొనిపోయి సమాధి చేస్తారు, సమాధి చేయబడినవానికి పనియని ఏ మనుష్యుడును పిలువలేదు.[17]

రెండవది, రక్షణయను దేవుని వరాన్ని మానవాళి ఉపయోగించుకొనడంలో "క్రియల" స్థానాన్ని నిజంగా మత రచయితలు పట్టుకోలేదని నేను ఒప్పింపబడ్డాను. కొందరు William Temple మాటలను ప్రతిధ్వనిస్తుంటారు: "నా విమోచనకు నేను అర్పించుకో గలిగింది అంతా (నా) పాపమే ..."[18] రక్షింపబడడానికి మనము ఏమీ చేయము, కాని మనము రక్షింపబడినందున – అనడంతో అనేకులు తృప్తిపడిపోతున్నారు – ఆ ప్రతిపాదనలో కొంత సత్యముంది, కాని అది సత్యమంతటిని వ్యక్తపరచలేకపోతుంది.

రక్షణ అనేది *వరం*, అది *సంపాదించుకొనడానికి* లేక *యోగ్యత పొందడానికి* వీలుపడదని స్పష్టంగా చెప్పే ఈ రచయితల వాంఛను నేను అభినందిస్తాను. అదే సమయంలో, కాల్విన్‌కు సంబంధించిన భవిష్యత్ నిర్ణయాన్ని నమ్మేవారికిని, ప్రతి వ్యక్తి యొక్క స్వేచ్ఛా చిత్తాన్ని నమ్మేవారికిని మధ్య గత దినాల్లో జరిగిన యుద్ధాన్ని మరచిపోయారాయని నేను ఆశ్చర్యపడుతున్నాను.

తమ సొంత రక్షణ విషయంలో వ్యక్తులు చేయవలసింది ఏమీ లేదని భవిష్యత్ నిర్ణయమనే సిద్ధాంతాన్ని ఉపదేశించేవారు నేర్పించారు. కొందరు మాత్రం రక్షించబడ దేవుడు ముందుగా నిర్ణయించినట్టు వారు నమ్ముతారు మరియు తక్కినవారు నశించి పోతారు. "ఆ ఏర్పరచబడినవారు" తమ సొంత రక్షణకొరకు సంపూర్ణంగా ఏమే చేయ నవసరం లేదట. దేవుడు తానే స్వయంగా వారి హృదయాలలో విశ్వాసాన్ని ఉంచి, వారికి ఆత్మ సంబంధమైన జీవాన్ని (జీవితాన్ని) యిస్తాడట. మరోవైపు, స్వేచ్ఛా చిత్తాన్ని ప్రబోధించేవారు, ప్రతి వ్యక్తియు "స్వాతంత్ర్యముగల నైతిక ఏజెంటని" బైబిలు ఉపదేశిస్తున్నట్టు వక్కాణిస్తారు. ఒక వ్యక్తి నశించుతాడో లేక రక్షింపబడతాడో నిరంకుశంగా దేవునివలన చేయబడిన తీర్మానం మీద ఆధారపడదు, కాని సువార్తకు వ్యక్తి లోబడతాడో, లోబడడో అనేదానిమీద ఆధారపడియుంటుంది (రోమా 10:16 చూడు).

భవిష్యత్ నిర్ణయాన్ని గూర్చి తరువాత పాఠాల్లో చర్చించుదాం. ప్రస్తుతానికి, "క్రైస్తవులని" తమ్మునుతాము పిలుచుకునే అనేకుల ఏకాభిప్రాయమేమంటే – బైబిలు స్వేచ్ఛాచిత్తాన్ని ఉపదేశిస్తుందని గమనించుదాం. నా వద్దనున్న ప్రతి వ్యాఖ్యానపు సిద్ధాంత స్థితి ఆలాటిదిగా గోచరిస్తుంది. విషయం అద్దెయుండగా, అతడు రక్షింపబడతాడో లేదో అనేది ప్రతి వ్యక్తికి సంబంధించిందని, చివరిలో, అంగీకరించ ఈ రచయితలకు కష్టం ఎందుకుండాలి?

- అతడు సువార్తను వినవచ్చు లేక అలక్ష్యం చేయవచ్చు.
- అతడు యేసునందు విశ్వాసముంచవచ్చు లేకపోవచ్చు.
- ప్రభువువారి ఆహ్వానాన్ని అతడు అంగీకరించవచ్చు లేక నిరాకరించనూ వచ్చు.
- అతడు దేవునికి లోబడవచ్చు, లోబడకపోవచ్చు.
- అతడు క్రీస్తును వెంబడింపవచ్చు లేక వెడలిపోవచ్చు.

ఒకడు విని, విశ్వసించి, అంగీకరించి, లోబడి, వెంబడించినట్టయితే, అతడు తన రక్షణను సంపాదించుకున్నాడని అర్థమా? తప్పక కాదు. ఏదియెలాగున్నా, తన సొంత రక్షణలో తన భాగమున్నదని దాని అర్థం. దేవుడు మనకు చేసినదానితో పోల్చితే, అది "ఏమే లేదని" నేను అంగీకరిస్తాను. అది బహు అల్పమైన భాగం – అయినా అది భాగమే. ఈ మేరకు, ఒక వ్యక్తి తన సొంత రక్షణకు సమర్పించుకుంటాడు. "Contribute" అనే మాటమీద రాద్ధాంతం చేయవద్దు; దేవుని కృపను సద్వినియోగం చేసికొనడానికి ఒక వ్యక్తి కొంత చేయాలి అని బైబిలు బోధిస్తున్నట్టు మనం గ్రహించుదాం (అపొస్తలుల కార్యములు 2:37, 38).

**బాధ్యత vs. ప్రేమ**

విధేయత యొక్క అవసరతపై ఉపదేశం కృపమీద పౌలు యొక్క ఉపదేశాన్ని నిరర్థకం చేస్తుందని తలంచేవారి ఆలోచనలకు ఈ పాఠంలో ఎక్కువ భాగం సంబోధింపబడింది. ముగించడానికి ముందు, "విశ్వాసంవలన నీతిమంతులుగా తీర్చబడతారనే" ఉపదేశం ప్రభువుకొరకు జనులు పని చేయకుండ నిరాశపరచబడవచ్చుననే అక్కరను గూర్చి నేనొక మాట చెప్పవలసియుంది.

సహోదరులు Thomas గారు రోమా 4ను చర్చిస్తూ, చట్టము/క్రియా నియమముతో కృప/విశ్వాస నియమాన్ని చూపుతూ, సరిగా అర్థం చేసికొంటే, తక్కువకంటె ఎక్కువ పనిలో రెండవది ఫలిస్తుందని నొక్కి చెప్పాడు. ఆయన పలు ఉదాహరణలు ఉపయోగించాడు.[19] అందులో నర్సుగా తర్ఫీదుపొందిన యువతిని గూర్చినది చేర్చబడింది.

> ఒక నర్సు తన కోర్సు ముగించి నిమోనియాతో బహు జబ్బుగా ఉన్న బిడ్డకు నర్సింగ్ చేసే ఉద్యోగాన్ని పొందింది. తన పని మానవ యోగ్యతమీద జీతంకొరకు చేయబడేది, పని ఎంతో జీతమంతగా కాంట్రాక్టుమీద ఆమె పని ఆధారపడియుంటుంది. ఏర్పాటు తరువాత ఆమె తన సంపాదన విషయంలో అతిశయించవచ్చు, మంచిగా చేయబడిన పనికి గౌరవం పొందుతుంది. ఆమెకు యివ్వబడే జీతం బహుమానంగా కాకుండా ఋణంగా యివ్వబడేది. ఇవ్వబడే జీతంలో ప్రేమగాని, కృపగాని ఉండదు. ఏదియెలాగున్నా, తగిన సమయంలో ఆ నర్సు వివాహం చేసికొంటుంది, బిడ్డను కంటుంది. ఆ బిడ్డకు నిమోనియా అంటుకొని సామర్థ్యంగల నర్సు సేవలు కావలసి వచ్చాయి. ఇప్పుడు తల్లిగా ఏ కాంట్రాక్టుగాని, జీతము గ్యారంటీగాని అవసరముండదు. తాను యోగ్యతపొందిన పనిని చేయడానికి ముందుకు వస్తుంది. ప్రేమ మరియు ఆ బిడ్డతో తనకు గల సంబంధం మీద సేవలు ఆధారపడియుంటాయి. బిడ్డ బాధపడినప్పుడు ఆమె బాధపడుతుంది, బిడ్డ మెరుగుపడుతుంటే వారి యింటి పరిస్థితి మెరుగుపడుతుంది. ఇప్పుడు దీర్ఘంగాను, కఠినంగాను పనిచేస్తుంది – ప్రేమనుబట్టి,

బాంధవ్యాన్నిబట్టి, ఆమె ఎన్నడు గడియారంవైపు చూడదు. ఆమె పని క్రైస్తవుని "విశ్వాసము యొక్క విధేయతకు" సాటిగానున్నది.[20]

దేవుని ఆశ్చర్యమైన కృపను గ్రహించుకొనుటయందు నీవు ఎదుగుచుండగా, ప్రభువు కొరకైన నీ ప్రయాసలు "బాధ్యతను జరిగిస్తున్నావన్నట్టు" కాకుండ, తగ్గిపోతూ, "ప్రేమ ప్రయాసగా" ఎక్కువ ఎక్కువగా మారుతుంది (1 థెస్సలొనీకయులకు 1:3)!

## ముగింపు

నీతిమంతులుగా తీర్చబడే రెండు నియమాలకు సంబంధించిన దయాగ్రామును మరోసారి చూడు: చట్టము/క్రియా నియమము మరియు కృప/విశ్వాస నియమము.

- ఒకడు చేసినదానినిబట్టి మొదటిది అతిశయాన్ని ప్రోత్సహిస్తుంది (2 వచనం), రెండవది దేవునిపై ఆధారపడిన భావననుబట్టి అణకువను పెచ్చు చేస్తుంది (పెంపారజేస్తుంది).
- ఒకడు తన రక్షణను *సంపాదించుకొనడం* మీద మొదటిది నొక్కి చెప్పుద్ది, రెండవది, రక్షణను సంపాదించుకొనడం అసాధ్యమని అది క్రియలవలన కాదని ప్రకటిస్తుంది.
- మొదటిది *మానవ యోగ్యతమీద* ఆధారపడింది, రెండవది, ఆత్మ సంబంధమైన దీవెనలు *తనవలన కలిగినవి* కావు, ప్రభువునొద్దనుండి వచ్చాయని అంగీకరిస్తుంది.
- మొదటిది మానవ *సాధనమీద* కేంద్రీకరించబడుతుంది, రెండవది, దేవుని కృపమీద *నమ్మికయుంచడమందు* ఆధారపడింది.
- రక్షణ దేవుడు మనకు *ఋణపడియున్నట్టు* చేయ మొదటిది ప్రయత్నిస్తుంది (4 వచనం), విమోచన ప్రభువునుండి కలిగిన వరమని రెండవది అంగీకరిస్తుంది.

తారతమ్యాన్ని జాగ్రత్తగా యోచించు, ఏ నియమాన్ని పౌలు బోధించాడు? నీవు ఏ నియమం క్రింద ఉండగోరుతున్నావ్? ఏ నియమము నిరీక్షణను ప్రసాదిస్తుంది?

పెద్ద స్కాట్‌లాండ్ పట్టణంలోని స్లమ్‌లో (slums) ఒక సువార్తికుడు ప్రసంగించుతున్నాడు. త్రాగుబోతులతో అతడు మాట్లాడుతుండగా, "వీధి ప్రజలు," వేశ్యలను అతడు "వారి దుస్థితినుండి వెలుపలికి లాగ ప్రయత్నించాడు." జీవితాన్ని సరిక్రొత్తగా ప్రారంభించడానికి అతడు వారికి సవాలు విసిరాడు. ఆ గుంపుకు చివరిలో, పాపంలో కూరుకొనిపోయి బహుగా దిగజారిన ఒక స్త్రీ నిలిచియుంది. మేలుగా మారడానికి తీవ్రమైన హెచ్చరికను ఒక గంటసేపు విన్న తరువాత ఆమె యికనేమాత్రమును సహించలేక, "నీ తాడు నా దగ్గరకు చేరడానికి బహు చిన్నది" అని ఆమె కేక వేసిందట![21] చట్టము/క్రియా నియమము అనేది పాపంలో ఉన్న వారియొద్దకు చేరి దోషంలోనుండి వారిని వెలుపలికి లాగడానికి

చాలని "త్రాడని" తన పాపస్థితిని, లోపాలను ఎరిగిన వ్యక్తి గ్రహిస్తాడు. కృప/విశ్వాస నియమము పాపిని చేరగలిగినంత పొడవైన "త్రాడైయుంది." ఆ "త్రాడు" సిలువపై క్రీస్తు మరణమందు వ్యక్తపరచబడిన దేవుని ప్రేమయైయుంది!

## సూచనలు

[1]ఆరంభపు ఆలోచనలు నా జ్ఞాపకాలు మరియు J. D. Thomas క్లాస్ నోట్సు – రోమా పత్రికపై 1955లో Abilene Christian College. [2]*Logizomai* చర్చ 4:1–3, 5 సంబంధంతో చూడు. [3]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 150. [4]Leon Morris, *The Epistle to the Romans* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 198. [5]Ibid. [6]"ధన్యులు" (*makarios*) నమ్మకమైన దేవుని బిడ్డ మాత్రమే ఎరుగగల ప్రత్యేకమైన సంతోషం – "సంతోషము మరియు ఎక్కువ" అనవచ్చు. [7]పౌలు తన వాడుక చొప్పున పాత నిబంధన గ్రీకు తర్జుమా (సెప్టూజంట్‌నుండి కోట్ చేశాడు LXX). [8]నీ శ్రోతలకు కథ తెలియకపోతే దాన్ని నీవు రివ్యూ చేయగోరవచ్చు. [9]కీర్తన 51పై హెడ్డింగ్ "క్షమాపణ కొరకు విరిగి నలిగిన పాపి ప్రార్థన." [10]James E. Smith, *The Wisdom Literature and Psalms,* Old Testament Survey Series (Joplin, Mo.: College Press Publishing Co., 1996), 261.

[11]"పాపము" మీద పద పఠనం చూడు. 3:23పై చర్చలో ఈ వచనంలో "పాపము" యొక్క క్రియా రూపం వాడబడింది. 4:7, 8లో నామవాచకపు రూపం వాడబడింది. [12]C. F. Keil and Franz Delitzsch, "Psalms," *Commentary on the Old Testament,* vol. 5 (Peabody, Mass.: Hendrickson Publishers, 1989), 395. [13]Ibid. "అది ఎన్నడే జరుగలేదన్నట్టు" అనే మాటలు దావీదు దోషాన్ని మాత్రమే సూచిస్తాయి, పాప ఫలితాలను సూచించవు (2 సమూయేలు 12:10 చూడు). [14]This thought is expanded in Robertson L. Whiteside, *A New Commentary on Paul's Letter to the Saints at Rome* (Fort Worth, Tex.: Manney Co., 1945), 89-90. [15]Adapt this illustration to fit where you live (regarding the kind of work a man might be asked to do, for example). [16]Charles Hodge, *Commentary on the Epistle to the Romans* (Princeton, N.J.: N.p., 1886; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1968), 109. [17]David Lipscomb, *A Commentary on the New Testament Epistles,* vol. 1, *Romans,* 2d ed., rev. and enl. (Nashville: Gospel Advocate Co., 1943), 82. [18]Quoted in Leslie C. Allen, "Romans," *New International Bible Commentary,* ed. F. F. Bruce (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1979), 1324. [19]These illustrations, plus an additional one, are given in David Roper, *Jesus Christ and Him Crucified* (Arvada, Colo.: Christian Communications, 1976), 106-8. [20]J. D. Thomas, *Romans,* The Living Word series (Austin, Tex.: Sweet Publishing Co., 1965), 33.

[21]Adapted from David F. Burgess, comp., *Encyclopedia of Sermon Illustrations* (St. Louis: Concordia Publishing House, 1988), 125.